గ్రంథాలయాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - కోటవురట్ల: స్థానిక గ్రంథాలయాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకొని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని వ్యాయామ ఉపాధ్యాయుడు పెద్ద మస్తాన్ అన్నారు. గురువారం శాఖ గ్రంథాలయ అధికారి అప్పలనాయుడు ఆధ్వర్యంలో గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థి విద్యార్థి విద్యార్థులుపాల్గొని బుక్ రీడింగ్, పొడుపు కథలు, భారతం, రామాయణం విజ్ఞానానికి సంబంధించిన అనేక అంశాలపై చర్చించారు. అనంతరం దేశ నాయకుల జీవిత చరిత్రను ఉపాధ్యాయులు మస్తాన్ విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరు పెద్దల పట్ల గౌరవం, దేశభక్తి, క్రమశిక్షణతో కూడిన విద్య అలవర్చుకోవాలన్నారు.

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడుగా జి.ఫణీంద్ర కుమార్

విశాలాంధ్ర - అనకాపల్లి: సీపీఐ జిల్లా 2వ మహాసభలు ఈనెల 5, 6, 7 తేదీలలో ఎలమంచిలిలో ఘనంగా నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ మహాసభల్లో జి.ఫణంద్ర కుమార్‌ను జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నుకున్నందుకు పార్టీ జిల్లా సమితి సభ్యులకు, పార్టీ నాయకులకు విప్లవ ధన్యవాదాలు తెలియజేశారు. ఇప్పటికే ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నానని, ఇప్పుడు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నుకున్నందుకు చాలా సంతోషమన్నారు. విద్యార్థుల సమస్యల పట్ల పోరాటాలు ఏవిధంగా నిర్వహిస్తున్నామో ఆ రకంగా ప్రజా సమస్యలపై, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన పోరాటాలు నిర్వహిస్తామన్నారు.

సీపీఐ జిల్లా సమితి సభ్యునిగా బాబ్జి ఎన్నిక

విశాలాంధ్ర - నక్కపల్లి: సీపీఐ జిల్లా సమితి సభ్యునిగా బాబ్జి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సొంత భవనాలు ఏర్పాటు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం తక్షణమే సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని, వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, అలానే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి రాకముందు ఒక మాట వచ్చాక మరో మాటతో ప్రజలను, మోసం చేస్తున్నాయని అన్నారు. ఇలాంటి అబద్ధపు హామీలతో మాయ మాటలతో ఎంతోకాలం అధికారంలో ఉండలేరని ప్రజలు తిరగబడే రోజు దగ్గర్లోనే ఉందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడతామన్నారు.

రోడ్డు ప్రమాదాలపై ఆటో డ్రైవర్లకు అవగాహన

విశాలాంధ్ర - యస్.రాయవరం: ప్రయాణ సమయంలో ఆటో డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలని ఎస్సై ఏ.విభూషణరావు అన్నారు. గురువారం మండలంలో ముఖ్య వ్యాపార కేంద్రమైన అడ్డరోడ్డులోని నక్కపల్లి సర్కిల్ కార్యాలయం వద్ద ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనల ప్రకారం ప్రయాణికులను తీసుకుని వెళ్లాలని, రికార్డులు సక్రమంగా ఉండాలని సూచించారు. నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మోదకొండమ్మకు 33 కేజీల వెండి కవచం అందజేత

విశాలాంధ్ర - వి.మాడుగుల: ఉత్తరాంధ్ర ఇలవేల్పు మాడుగుల మోదకొండమ్మ ఆలయంలో గురువారం ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, కమిటీ సభ్యులు శ్రీనాధు శ్రీనివాసరావు, దంగేటి సూర్యారావు, భీమర శెట్టి పైడినాయుడు ఆధ్వర్యంలో మోదకొండమ్మ అమ్మవారికి రూ. 33లక్షల విలువైన 27 కేజీల వెండి కవచం, రూ.9లక్షలతో 8తులాలు బంగారు శతమానాలను అలాగే మాజీ సర్పంచ్ మండల జయ శ్యామలరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు మండల ఛాయారాం ధనలక్ష్మి దంపతులు సొంత నిధులతో 38 కేజీల ఇత్తడిగంటను సమకూర్చగా, వాటిని మాడుగుల ఎమ్మెల్యే బండారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణమూర్తి ఆలయ అభివృద్ధి కృషి చేస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పాల్గొన్నారు.

చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర - అచ్యుతాపురం: ఎదిగే పిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలని ఈసాన్ పిల్లల ఆసుపత్రి వైద్యులు ధర్మిరెడ్డి వెంకట్ అన్నారు. రగ్బీ కోచ్ వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విఆర్ సమ్మర్ క్యాంప్‌నకు వస్తున్న పిల్లలకు గురువారం పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎదిగే పిల్లలు రాగిజావ, ఆకుకూరలు, పండ్లు, ఉడకబెట్టిన గుడ్లు పాలు వంటి పోషకాహారం తీసుకోవాలన్నారు. అనంతరం పిల్లల ఎత్తు, బరువు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రగ్బీ అసోసియేషన్ సభ్యులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి ఎడిటర్ ఇంటిలో సోదాలపై ఏపీయూడబ్ల్యూజే నిరసన

విశాలాంధ్ర - అనకాపల్లి: సాక్షి ఎడిటర్ ఇంటిలో సోదాలపై అనకాపల్లి ప్రెస్ క్లబ్ (ఏపీయూడబ్ల్యూజే) నిరసన తెలిపి ఆర్డీవో షేక్ ఆయిషాకు గురువారం వినతి పత్రం అందజేశారు.సాక్షి దినపత్రిక ఎడిటర్ ఇంటిలో ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా పోలీసులు సోదాలు చేయడాన్ని యూనియన్ నాయకులు తప్పుపట్టారు. ప్రభుత్వానికి నచ్చని వార్తలు వస్తే మీడియాను బెదిరించే ధోరణిలో పాలకులు వ్యవహరించడం సరికాదన్నారు.రాజ్యాంగం ప్రసాదించిన భావ ప్రకటన స్వేచ్ఛను ప్రభుత్వాలే కాలరాయడం బాధాకరమని అన్నారు. కార్యక్రమంలో అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మల్ల భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి గణేష్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ. వెంకట అప్పారావు, కర్రీ గంగాధర్, సాక్షి విలేకరులు వీరబాబు, మధు, రామచంద్రరావు పాల్గొన్నారు.

మూతబడ్డ షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించాలి

- రైతులకు, కార్మికులకు బకాయిలు చెల్లించాలి
- స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రాము నాయుడు

విశాలాంధ్ర - అనకాపల్లి: జిల్లాలో మూతపడ్డ షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించాలని, రైతులకు, కార్మికులకు ఇవ్వాల్సిన బకాయిలు చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో గల పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 5, 6 తేదీలలో ఎలమంచిలిలో జరిగిన జిల్లా రెండవ మహాసభలో పలు తీర్మానాలు చేశామని అన్నారు. తాండవ, శారద జలాల పరిరక్షణ, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకునే ప్రయత్నాలు, అటవీ బంజర భూములు, ప్రభుత్వ భూములలో గిరిజనులకు పట్టాలు, సాగు చేస్తున్న గిరిజనేతరులకు సాగు పట్టాలు ఇప్పించే విధంగా ఉద్యమాలు చేయడానికి తీర్మానాలు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా ఎన్నికల ముందు అధికారం కోసం కూటమి నాయకుడు ఇచ్చిన హామీలు అమలు చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి వంటి కార్యక్రమాలు చేయడానికి తీర్మానించినట్లు రాము నాయుడు తెలిపారు. జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడుతూ పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన, చెందుతున్న ఈ జిల్లాలో కాలుష్య రహిత పరిశ్రమలకు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అచ్యుతాపురంలో ఎస్ ఈ జెడ్, పరవాడలో ఫార్మా, నక్కపల్లిలో ఇండస్ట్రియల్ కారిడార్ వంటి పరిస్థితులలో స్థానికులు ఉద్యోగాలు ఇవ్వకుండా మొండి చేయి చూపించారని అన్నారు. ఆ కాలుష్య పరిశ్రమ ద్వారా వచ్చే కాలుష్యంతో ప్రజలు చనిపోవడమే కాకుండా, అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడలో ప్రజలు తిరస్కరించిన డ్రగ్స్ పరిశ్రమను జిల్లాలో ఏర్పాటు చేస్తూ మా గొప్పతనమే అంటూ ఇక్కడి ప్రజాప్రతినిధులు గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురు బాబు, అనకాపల్లి మండల కార్యదర్శి వియ్యపు రాజు ఉన్నారు.

ప్రజల భద్రతకు కొత్త దిక్సూచి సేఫ్ స్టే మొబైల్ యాప్: ఎస్పీ తుహిన్ సిన్హా

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ప్రజల భద్రత కోసం జిల్లా పోలీసు శాఖ మరో ముందడుగు వేసింది. సాంకేతికతను వినియోగిస్తూ, ప్రజల రక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించాలన్న లక్ష్యంతో "సేఫ్ స్టే" (సముదాయాలను మెరుగైన నిఘాతో రక్షించటం) అనే ప్రత్యేక మొబైల్ యాప్ ను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా గురువారం ప్రారంభించారు. అనంతరం జిల్లా పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు చేశారు. ఈ యాప్ ద్వారా హెూటళ్లు, లాడ్జీలు, ప్రైవేట్ గెస్ట్ హౌస్‌లలో తలదాచుకుంటున్న అతిథుల వివరాలను సురక్షితంగా నమోదు చెయ్యవచ్చని తద్వారా, వారికి నేర చరిత్ర ఉన్నదా లేదా అనే విషయాన్ని పోలీసు డేటాబేస్‌తో సరిపోల్చి, అనుమానాస్పద వ్యక్తులపై ముందస్తు చర్యలు తీసుకునే వీలుంటుంది. ఇది నేరాలు అడ్డుకునే దిశగా కీలక పాత్ర పోషించనుందని ఎస్పీ తెలిపారు. ఇందులో "సేఫ్ స్టే" యాప్ వినియోగ విధానం, దాని అమలు సంబంధిత మార్గదర్శకాలు, తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.జిల్లాలోని అన్ని హెూటళ్ళు, లాడ్జీలు, గెస్ట్ హౌస్‌లు ఈ యాప్ వినియోగాన్ని తప్పనిసరిగా చేపట్టాల్సిందిగా ఎస్పీ ఆదేశించారు. "ప్రజల భద్రత పోలీస్ శాఖకు అత్యంత ప్రాధాన్యత" అని ఎస్పీ స్పష్టం చేశారు. కార్యక్రమంలో సైబర్/సోషల్ మీడియా సెల్ ఇన్స్పెక్టర్ బెండి వెంకటరావు, ఎస్సై సురేష్ బాబు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా మరిడిమాంబ ఉత్సవం

విశాలాంధ్ర - చోడవరం: ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారు ఉత్సవాన్ని చోడవరం పట్టణంలో గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. స్థానిక అంకుపాలెం రోడ్డులో గల అమ్మవారు ఆలయానికి పట్టణంలోని పెద వెలమ వీధి తోబాటు పలువురు ప్రజలు మహిళలు ఘటాలను ఊరేగింపుగా తీసుకువచ్చి మరిడి మహాలక్ష్మికి భక్తి శ్రద్ధలతో సమర్పించారు. మరిడి మహాలక్ష్మి అమ్మవారు ఆలయ ధర్మకర్తలు, మాజీ ఎంపీపీ గూనూరు వెంకట సత్యనారాయణ (పెదబాబు), రాష్ట్ర తెలుగు రైతు సంఘం ఉపాధ్యక్షుడు, గోవాడ సుగర్స్ మాజీ చైర్మన్ గూనూరు మల్లునాయుడులు వేకువ జాము నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు, బిజెపి నాయకులు ఈర్లే శ్రీరామ్ మూర్తి, పలువురు మహిళలు భక్తులు ఉన్నారు.

వరి పొలాల పరిశీలన

విశాలాంధ్ర - యలమంచిలి: మండలంలోని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్‌రావు పర్యటించి వరి పొలాలను పరిశీలించారు. యలమంచిలి మండలంలో రామారాయుడుపాలెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా తోట గణేష్ చేపడుతున్న వరి మినీ కిట్ ఎన్ఎల్ఆర్ 3648 రకమును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త రకము మంచి దుబ్బు రావడం అలాగే పురుగులు, తెగుళ్ళు తట్టుకునే సామర్థ్యం ఉండడం వలన మంచి దిగుబడి వచ్చే అవకాశముందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు మోహన్‌రావు, సుమంత, సౌజన్య, శంకర్ గోవింద, రైతు సేవ కేంద్ర సిబ్బంది, ఏపీసిఎన్ఎఫ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

బంగారమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే పంచకర్ల

విశాలాంధ్ర - సబ్బవరం: మండలంలోని మొగలిపురం గ్రామ ప్రజల ఆరాధ్య దేవత బంగారమ్మ తల్లి పండుగ అనుపు మహెూత్సవం సందర్భంగా గురువారం అమ్మవారికి ప్రత్యేక పూజలు, ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ జనసేన నాయకుడు మేడపాటి రాము, తమరాన సత్యన్నారాయణ, మండల జనసేన పార్టీ నాయకులు బలిరెడ్డి అప్పారావు, ఇందల రమణ, మండల పార్టీ అధ్యక్షులు కర్రీ కనకరాజు, గండి దుర్గాప్రసాద్, మామిడి శంకర్రావు , మామిడి కొండజి, బైలపూడి దేవుడి బాబు, బంతి కోళ్ల పద్మ, సింగంపల్లి శ్రీనివాస్, కర్రీ నర్సింగరావు, గొర్లి నూకరాజు, కంచిపాటి రాంబాబు, ఉగ్గిన రాము, దొడ్డి ప్రకాష్, పెద్దాడ రవణమ్మ, గజ్జి నర్సింగరావు, వల్లా రమణ,జెట్టి ప్రసాద్, పల్లి మంగరాజు, కాపుశెట్టి ప్రసాద్, గణేషు, కృష్ణ పాల్గొన్నారు.

బలిఘట్టంలో ఎడ్ల పందెం పోటీలు

హాజరైన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

విశాలాంధ్ర - నర్సీపట్నం: బలిఘట్టం గ్రామంలో శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎడ్ల పందెం పోటీలను స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ పోటీల్లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 11 మంది రైతులు పాల్గొన్నారు. వీరిలో 8 మందికి నగదు బహుమతులు అందించగా, మిగతా వారికి దారి ఖర్చులు అందజేశారు. వీరికి స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు చేతుల మీదుగా నగదు బహుమతులు అందజేశారు. మొత్తం మూడు రౌండ్లకు గాను 2 నిమిషాలు 12 సెకండ్ల వ్యవధిలో గమ్యం చేరిన కె.ఎల్.బి.పట్నం గ్రామంకు చెందిన బండారు చరణ్ హర్ష మొదటి బహుమతిగా రూ.15,000 గెలుచుకున్నారు. రెండో బహుమతిని లెక్కలవాని పాలెం గ్రామానికి చెందిన పైడితల్లమ్మ తల్లి 2 నిమిషాలు 13 సెకండ్లలో గమ్యం చేరి రూ.12,000 పొందారు. మూడవ బహుమతిగా అర్జున్ గిరి గ్రామానికి చెందిన పరవాడ నాయుడు 2 నిమిషాలు 14 సెకండ్లలో గమ్యం చేరి రూ.10,000 అందుకున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ "గ్రామీణ ప్రాంతాలలో జరిగే సంప్రదాయ ఎడ్ల పందాలు మన సంస్కృతిని ప్రతిబింబిస్తాయన్నారు.

జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్డులు పంపిణీ

విశాలాంధ్ర - వి.మాడుగుల: జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వారికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ రాయపరెడ్డి కృష్ణ అన్నారు. మండలంలోని ఘాట్ రోడ్డు జనసేన పార్టీ కార్యాలయం వద్ద గురువారం క్రియాశీల సభ్యత్వం నమోదు కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని రాయపు రెడ్డి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గ వ్యాప్తంగా సుమారుగా 5200 క్రియాశీల సభ్యత్వ నమోదు చేయడం జరిగిందని అన్నారు. ఒక్క మాడుగుల మండలంలోని 3000 పైగా సభ్యత్వాలు చేయడం జరిగిందన్నారు. ఇంకా మరిన్ని సభ్యత్వాలు నమోదుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గ(ట్రె)డ్డిశివాజీ ప్రధాన కార్యదర్శి దాసరి అచ్యుతరావు, అశోక్ కుమార్, జనసేన కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మరిడి మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మునగపాక: మండలంలో మెల్లిపాక పంచాయతీ యాదగిరిపాలెం గ్రామంలో వెలసిన ఉన్న శ్రీమరిడి మహా లక్ష్మి అమ్మవారి నూతన ఆలయం ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, ఎలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం ఆలయ కమిటీ ఎమ్మెల్యే సుందరపును ఘనంగా సత్కరించి,తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు,మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరుశురాం కూటమి నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మంగళపురం ఆనకట్ట మరమ్మతులకు విశాఖ డెయిరీ ట్రస్ట్ చేయూత

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: దాదాపు మూడున్నర వేల ఎకరాలకు సాగు నీరు అందించే మంగళాపురం ఆనకట్ట మరమ్మతు పనులకు విశాఖ డెయిరీ ట్రస్ట్ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ చేతుల మీదుగా నాలుగు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. గత ప్రభుత్వ హయాంలో నాయకుల వాగ్దానాలు హామీలకే పరిమితం కావడంతో ఐదేళ్ల నుంచి రైతులు ఇబ్బంది పడుతున్నారు. కుముందాంపేట, విజయరామరాజుపేట, మంగళాపురంటీ చీడికాడ మండలం దండిసురవరం, దిబ్బపాలెంటీ చోడవరం మండలం లక్ష్మీపురం గ్రామాల పరిధిలో సుమారు 3,500 ఎకరాల ఆయకట్టు వుంది. కోనాం జలాశయం నుంచి ఈ ఆనకట్టకు నీరు చేరుతుంది. ఈ ఆనకట్ట కింద 2018లో సంభవించిన వరదలకు ఆనకట్ట కొట్టుకు పోయింది. దీంతో పంట కాలువకు నీరు ప్రవహించక, రిజర్వాయర్ నుంచి వచ్చిన నీరు వచ్చినట్టు దిగువకు వెళ్లిపోతున్నది. ఆనకట్టను పునర్నిర్మించాలని రైతులు పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేశారు. అయినా స్పందన లేకపోవడంతో 2019లో రైతులు చందాలు వేసుకుని తాత్కాలికంగా మరమ్మతులు చేయించారు. రెండేళ్లపాటు పొలాలకు బాగానే నీరందింది. మళ్లీ 2021 సెప్టెంబరులో భారీ వర్షాలు కురిసి, వరద ఉధృతంగా ప్రవహించడంతో ఆనకట్ట కొట్టుకుపోయింది. రైతుల సమస్యను తెలుసుకున్న విశాఖ డెయిరీ చైర్మన్ ఆనందబాబు గతవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి ట్రస్టు ద్వారా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. దానిలో భాగంగా డైరీ డైరెక్టర్ గేదల సత్యనారాయణ చేతుల మీదుగా విజయరామరాజుపేట మాజీ సర్పంచ్ దొడ్డి కిషోర్‌కు నాలుగు లక్షల రూపాయల చెక్కును అందజేసి వెంటనే పనులు ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు.

పంచాయతీ కార్మికుల సమస్యలపై సమ్మె

విశాలాంధ్ర - కే.కోటపాడు: పంచాయతీ కార్మికుల సమస్యలపై ఈనెల 20వ తేదీన ఒకరోజు సమ్మె చేపడుతున్నట్లు సిఐటియు మండల కార్యదర్శి నాయుడు బాబు తెలిపారు. గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బందికి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన విధంగా 21 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని, హైకోర్టు తీర్పు ప్రకారం టెండర్ విధానాన్ని రద్దు చేసి పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, పంచాయతీ కార్మికులకు గ్లౌజులు సబ్బులు నూనెలు ఇతర పనిముట్లు అందజేయాలని, పి ఎఫ్ ఈఎస్ఐ, ప్రమాద బీమా ఐదు లక్షల వరకు ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ సూపరెండెంట్ అప్పలరాజుకు వినతిపత్రం అందిం చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు జి.అప్పారావు. ఈశ్వర్ రావు, గాలి అప్పారావు, ఏపీ రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయన బాబు, మండల ప్రజా సంఘాల కన్వీనర్ ఎర్ర దేవుడు, రైతు సంఘం మండల కార్యదర్శి వనము నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలను నివారించాలి

విశాలాంధ్ర - చీడికాడ: బాల్యవివాహాలను నివారించాలని అనకాపల్లి జిల్లా బాలల సంరక్షణ కమిటీ మెంబర్ పి.మంగ అన్నారు. మండలంలోని జైతవరం గ్రామంలో గ్రామ సచివాలయంలో సర్పంచ్ కోడూరు సత్యవతి ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. అన్ని గ్రామాలలో బాలల సంరక్షణ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. బాల్య వివాహాలు నిరోధించడానికి మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలను అరికట్టడానికి కమిటీ సభ్యులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా కార్యదర్శి బెహరా సుధారాణి, వెల్ఫేర్ అసిస్టెంట్ చిన్నమ్మలు, సచివాలయ, వైద్య, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర - కశింకోట: మండలంలోని తాళ్లపాలెం శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం సందర్భంగా గురువారం బుక్ రీడింగ్ స్టోరీ టెల్లింగ్, చదరంగం, క్రికెట్, కళ్లగింతులాట, లూడో గేమ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో21 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి గ్రంథాలయ అధికారి జగన్ మాట్లాడుతూ ప్రతిరోజు గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని తద్వారా విజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు.

ఆపరేషన్ సింధూర్ పట్ల హర్షం

విశాలాంధ్ర - పాయకరావుపేట: ఆపరేషన్ సింధూర్ పట్ల జనసేన పార్టీ నాయకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాద దాడికి దీటుగా భారత సైన్యం దీటైన సమాధానం చెప్పిందని అన్నారు. 15 రోజుల్లో ప్రతీకార చర్య తీసుకుని ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేసి 100 మందిని మట్టు పెట్టారని తెలిపారు. భారత సైనికులకు భారతదేశ ప్రజలు అండగా ఉంటారని తోట నగేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజా రమేష్, ఇంజరపు సూరిబాబు, ఐ.ఎన్. మూర్తి, జగతా శ్రీధర్, పెంకే శ్రీను, దేవాది మంగాదేవి, ముక్కుడుపల్లి నాగరాజు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికలో తుప్పల తొలగింపు

విశాలాంధ్ర - మునగపాక: మండలంలో మూలపేట గ్రామంలో గల శ్మశాన వాటికలో జెసిబి సహాయంతో పిచ్చి మొక్కలు, మట్టి దిబ్బలను తొలగించి జంగిల్ క్లియరెన్స్ చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ భీశెట్టి గంగ అప్పలనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు యల్లపు రాజేశ్వర రావు, వార్డు మెంబర్లు ఆడారి సత్యనారాయణ, భీశెట్టి నారాయణ మూర్తి, ఎల్లపు హైమావతి నాయుడు, గ్రామ పెద్దలు భీశెట్టి సాంబ శివ, ఆడారి మోహన్ రావు, బొద్దేడ ఆదికుమార్ పాల్గొన్నారు.

జనసేన నాయకులకు కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - పాయకరావుపేట: జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న నాయకులకు జనసేన పార్టీ నాయకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజా రమేష్, ఇంజరపు సూరిబాబు, ఐ.ఎన్. మూర్తి, జగతా శ్రీధర్, పెంకే శ్రీను, దేవాది మంగాదేవి, ముక్కుడుపల్లి నాగరాజు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

నారా భువనేశ్వరిని కలిసిన పి.బి.వి.ఎస్.ఎన్.రాజు

విశాలాంధ్ర -సబ్బవరం : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిని విశాఖపట్నం విమానాశ్రయంలో గురువారం అనకాపల్లి జిల్లా టిడిపి తెలుగు యువత అధ్యక్షుడు పి.బి.వి.ఎస్.ఎన్ రాజు(బుచ్చిరాజు) మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆమెకు పుష్ప గుచ్చమిచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఆమెను కలిసిన వారిలో అనిమినీ రవి నాయుడు, తమ్మినేని మోహన్ ఉన్నారు.

విశాలాంధ్ర
పేజి : 2
అనకాపల్లి
శుక్రవారం 9, మే 2025

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-సబ్బవరం: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రతి ఒక్కరి జీవితంలో యోగా నిత్యకృతం కావాలని స్థానిక గ్రంథాలయం అధికారి వి. శిరీష అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక సబ్బవరం శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమంలో భాగంగా గురువారం విద్యార్థులకు న్యూస్ పేపర్ చదవడం,యోగ ఆసనాలు రిటైర్డ్ పర్సన్ రత్నకుమార్ చేయించారు. ఈ సందర్భంగా గ్రంథాలయం అధికారి వి.శిరీష మాట్లాడుతూ యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం పెంపొందుతుందని, ప్రతిరోజు పిల్లలు యోగ చేయడం వల్ల రోజంతా ఉత్సాహం, మేధాశక్తి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి ఎడిటర్ ఇంటిలో సోదాలపై ఏపీయూడబ్ల్యూజే నిరసన

విశాలాంధ్ర - నర్సీపట్నం: సాక్షి దినపత్రిక ఎడిటర్ ఇంటిలో ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా పోలీసులు సోదాలు చేయడాన్ని నిరసిస్తూ ఏపీయూడబ్ల్యూజే నర్సీపట్నం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో, ఆర్డీవో కార్యాలయంలో మెమో రాండం అందజేయడం జరిగింది. ప్రభుత్వానికి నచ్చని వార్తలు వస్తే మీడియాను బెదిరించే ధోరణిలో పాలకులు వ్యవహరించడం సరికాదన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన భావ ప్రకటన స్వేచ్ఛను ప్రభుత్వాలే కాలరాయడం బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ అధ్యక్షుడు స్వామి , ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కిషోర్ చింతల, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎడి బాబు, జిల్లా కార్యవర్గ సభ్యుడు అప్పారావు, నర్సీపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నానాజీ, జాయింట్ సెక్రెటరీ ప్రభాకర్, సాక్షి జిల్లా ఇన్చార్జి లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి: కూటమి ప్రభుత్వంలో పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వం పోలీసులు వ్యవహరిస్తున్నారని పాత్రికేయులు ఆరోపించారు. గురువారం సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి నివాసానికి ఎటువంటి ముందస్తు నోటీసులు లేకుండా పోలీసులు వెళ్లి సోదాలు చేయడాన్ని ఏపీయూడబ్ల్యూజే పాయకరావుపేట నియోజకవర్గం ప్రతినిధులు తప్పుపట్టారు. నల్ల రిబ్బన్లు ధరించి, తహసిల్దార్ నరసింహ మూర్తికి యూనియన్ ప్రతినిధులు, సత్యనారాయణ,ఆచంట రామకృష్ణ, రమేష్, వెంకటేష్ తాతాజీ గణేష్ కుమార్ వినతిపత్రం అందజేశారు.

కె.కోటపాడు: సాక్షి దినపత్రిక ఎడిటర్ ఇంటిలో ఎలాంటి నోటీసులో ఇవ్వకుండా పోలీసులు సోదాలు చేయడాన్ని నిరసిస్తూ ఏపీయూడబ్ల్యూజే చోడవరం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక పాత్రికేయులు కే కోటపాడు డిప్యూటీ తాసిల్దార్ రమేష్ బాబుకు మెమోరాండం అందించారు. ప్రభుత్వానికి నచ్చని వార్తలు వస్తే మీడియాను బెదిరించే ధోరణిలో పాలకులు వ్యవహరించడం సరికాదని పాత్రికేయులు అన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన భావ ప్రకటన స్వేచ్ఛను ప్రభుత్వాలు కాలరాయుడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు సురభి సతీష్, గజ్జి బాలగంగాధర్, నీలి శ్రీను, నంబారు అప్పారావు, ఎస్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్య ఏదైనా నేరుగా సంప్రదించండి

నియోజకవర్గ ఇన్చార్జ్ భీమరశెట్టి రాంకీ

విశాలాంధ్ర - అనకాపల్లి: సమస్య ఏదైనా నేరుగా సంప్రదించాలని జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ భీమరశెట్టి రామకృష్ణ (రాంకీ) తెలిపారు. మాజీ మంత్రి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సిఫార్సు లతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు ఎటువంటి ఆపద వచ్చిన మేమంతా వారికి వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కొణతాల రామకృష్ణ సారధ్యంలో అనకాపల్లి అభివృద్ధికి గాని ప్రజా సమస్యల మీద గాని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఏ సమస్యలున్నా పార్టీ ఆఫీసులో సంప్రదించాలని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న వారిలో లక్కరాజు గోవిందరావు (45000/), నున్నం ప్రవీణ్ -(202693/), యలమంచిలి నాగలక్ష్మి (20000/), సేనాపతి సంతోషి కుమారి (20000/), గోకివాడ దినేష్ (39222/) ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చదరం నాగేశ్వరరావు, శ్రీ నూకాంబిక దేవస్థానం చైర్మన్ పీలా నాగ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించాలి: సీపీఎం

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని కోనాం రెవెన్యూ పరిధిలో ఉన్న భూ సమస్యలు పరిష్కారం చేయాలని కోణం పంచాయతీలో ఉన్న 14 గ్రామాలకు చెందిన సీపీఎం మండల కార్యదర్శి రోంగాలి దేముడు నాయుడు, కుంబోయిన కన్నబాబు, వంటంగి రాము, చలుగు శ్రీనివాసరావు ప్రజాదర్బార్ కార్యక్రమంలో యం యల్ ఏ బండారు సత్యనారాయణ మూర్తికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 250 మంది రైతులము మా తాతా ముత్తాతల కాలం నుండి ప్రస్తుతం ఒరిసా రాష్ట్రము, జైపూర్ సంస్థానానికి రాజు అయిన అప్పటి రాజరాజ విక్రందేవ్ వర్మ మహారాజ్ కు చెందియున్న భూములని అప్పటి నుండి మేము సాగు చేసుకొని జీవిస్తున్నామన్నారు మాతోపాటు సుమారు 40 మంది వ్యవసాయ భూమిని గత కొద్ది సంవత్సరాలుగా సాగు చేసుకొని జీవిస్తున్నామని తెలిపారు. కోనాం రెవిన్యూ కి చెందిన మొత్తం భూములు సుమారు 2136 ఎకరాలు రాజుల కాలంలో గుత్తాదారు గావున్న చలుగు జగన్నాథం గతంలో జరిగిన రీ సర్వే లో తను పేరుమీద 10-1 పొందడం జరిగిందన్నారు వాస్తవానికి ఈ భూములలో కోనాం శివారు 14 గ్రామాలకు చెందిన సుమారు 600 కుటంబాలకు చెందిన గిరిజనులు పేదలు సాగు చేసుకొని జీవిస్తూ ఉంటున్నారనన్నారు. మా స్వాధీన అనుభవంలో ఉన్నటువంటి ఈ భూములపై మాకు పూర్తీ యాజమాన్యపు హక్కులు కల్పించి పట్టదార్ పాస్ పుస్తకాలను ఇచ్చి తగు న్యాయం చేయలని కోరారు.

20న దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయండి

- సిఐటియు ఉపాధ్యక్షులు గనిశెట్టి పిలుపు

విశాలాంధ్ర-మునగపాక: లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని మే 20న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సమ్మె జనరల్ బాడీ సమావేశం కార్మిక సంఘాలతో గురువారం మునగపాక కోపరేటివ్ బ్యాంక్ ఆవరణంలో జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ లేబర్ కోడ్స్ రద్దు చేయాలని మే 20 తేదీన దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని గనిశెట్టి పిలుపునిచ్చారు.కనీస వేతనాలు చట్టం అమలు చేయాలని,కార్మికుల పోరాటాల ద్వారా సాధించిన కార్మిక చట్టాలను యాజమాన్యాలుకి అనుకూలంగా మార్పులు చేసే చర్యలు విరమించాలని సమాన పనికి సమాన వేతన చట్టం అనేక కార్మిక చట్టాలను తొలగించడం దుర్మార్గమన్నారు.కేంద్రంలో బీజేపీ మోడీ ప్రభుత్వం దొంగచాటుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ కింద మార్చి వాటిని అమలు చేయడం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసింది దీనిని నిరసిస్తూ దేశంలో ఉన్న అన్ని కార్మిక,రైతు సంఘాలు మే 20 తేదీన దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి.సమ్మెను జయప్రదం చేయాలని గని శెట్టి కోరారు. లేబర్ కోడ్స్ రద్దు కోసం 17 అంశాలతో చార్ట్ ఆఫ్ డిమాండ్స్ సాధన కోసం మే 20ని జరిగే సార్వత్రిక సమ్మె విజయవంతం చేయడం కోసం కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని సమ్మెను జయప్రదం చేయాలని గనిశెట్టి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎస్ బ్రహ్మాజీ,మండల సిఐటియు కన్వీనర్ ఎ.రామలక్ష్మి,ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పార్వతి,మధ్యాహ్నం భోజన పథకం యూనియన్ నాయకురాలు,వివోఏలు,వీఆర్ఏల సంఘం నాయకులు శాంతి,సన్యాసిరావు,అంగన్వాడి యూనియన్ నాయకులు ఉమ తదితరులు పాల్గొన్నారు.

పొట్టిదొరపాలెంలో గుర్రపు గెడ్డపై వంతెన నిర్మాణం చేపట్టాలి

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: మండలంలో పొట్టిదొరపాలెం గ్రామానికి సుమారు 800 ఎకరాల ఆయకట్టు భూమికి రైతులు, వ్యవసాయ కూలీలు నిరంతరం గుర్రం గెడ్డను దాటి నిత్యం వ్యవసాయ పనుల నిమిత్తము వెళ్లి రావడం జరుగుతుందని ఏళ్ల తరబడి ఇదే ధోరణి కొనసాగుతుందని వర్షాకాలంలో గడ్డ ఉదృతమై ప్రవాహంతో నీరు ప్రవహించడం వల్ల ఆ గెడ్డను దాటి వ్యవసాయ పనులు కొరకు వెళ్లే వారు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్ళవలసి వస్తుందని చోడవరం జనసేన పార్టీ ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు వద్ద రైతులు వాపోయారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు, రైతులు మాట్లాడుతూ తాము ఈ గెడ్డ వలన ఎదుర్కొంటున్న సమస్యలు వర్ణనాతీతం అని ఎన్ని ప్రభుత్వాలు మారిన నాయకుల హామీలు నీటి మూటలుగా మిగిలిపోతున్నాయని ఈ గెడ్డ పై వంతెను నిర్మిస్తామన్న నాయకుల హామీ రాజకీయ హామీగానే మిగిలిపోతూ వస్తుందని తమకు ఈ గెడ్డపై వంతెన నిర్మించి న్యాయం చేయాలని ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి ఈ నిర్మాణం చేస్తే 800 ఎకరాల ఆయకట్టు రైతులకు మేలు చేసినట్లు ఉంటుందని వాపోయారు. ఈ సమస్య పై స్పందించిన రాజు మాట్లాడుతూ ఈ గెడ్డపై వంతెన నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలను స్థానిక శాసనసభ్యులు,ఎంపీ ద్వారా నిధులు మంజూరు చేయించి వంతెన నిర్మాణం కొరకు జనసేన పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు అడపా నరసింహమూర్తి , తుమ్మపాల రమేష్ , దాడి సూరి నాగేశ్వరరావు , శనివాడ నాయుడు బాబు , ఎడ్ల రామ్మూర్తి, దొండా సాయి, దొండా సన్యాసిరావు, మండపాక బాబురావు, మైచర్ల నాయుడు, బలిజ మహారాజు, ఉండా తాతారావు గంట్ల నరేష్ , బుదిరెడ్ల అరుణ్ , వద్ది గణేష్ , ముచ్చకర్ల నగేష్, రసూల్ , బంటు రామానాయుడు , జనతా గ్యారేజ్ పెంటారావు , గోకివాడ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న బొడ్డేడ

విశాలాంధ్ర-మునగపాక:మండలంలో యాదగిరిపాలెం గ్రామంలో వెలసిన ఉన్న శ్రీమరిడి మహాలక్ష్మి అమ్మవారి నూతన ఆలయం ప్రారంభోత్సవం,విగ్రహా ప్రతిష్ట కార్యక్రమానికి అరుకు పార్లమెంట్ పరిశీలకులు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ బొడ్డేడ ప్రసాద్ ను ఘనంగా సత్కరించి,తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర-మునగపాక:మండల కేంద్రమైన మునగపాక 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని శనివారం ఉదయం 09:00 నుండి మధ్యాహ్నం 02:00 వరుకు ఈ దిగులు తెలిపిన గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏపీఈపీడీసీఎల్ మునగపాక ఈఈ రామకృష్ణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.కావున మునగపాక,వాడ్రాపల్లి,పాత నాగవరం,కొత్త నాగవరం, ఓంపోలు,నాగులాపల్లి,ఉమ్మలాడా,గంగాదేవి పేట వరుకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.కావున ప్రజలు,రైతులు సహకరించవలసిందిగా కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - అచ్యుతాపురం : శుక్రవారం మండలంలో పలు గ్రామాలలో విద్యుత్ వైర్లు కింద పెరిగిన చెట్టు కొమ్మలు తొలగింపు కార్యక్రమంలో భాగంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఈఈ రాజశేఖర్ , ఏఈ యం శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు . మడుతూరు , తంతడి , రాజానపాలెం , వాడపాలెం , అంగవానిపాలెం దాసరిపాలెం యాతపాలెం ఎరిగిరెడ్డిపాలెం , చిప్పాడ , పూడిమడక , కడపాలెం గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు . వినియోగదారులు సహకరించాలని కోరారు.

విద్యార్థులు తెలుగుభాష యొక్క ప్రాధాన్యత తెలుసుకోవాలి

విశాలాంధ్ర-మునగపాక: విద్యార్థులు తెలుగు భాష యొక్క ప్రాధాన్యతను తెలుసుకోవాలని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పెంటకోట తులసిరావు విద్యార్థులకు వివరించారు.మునగపాక శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన తరగతులు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు తెలుగు భాష ప్రాధాన్యతను వివరించారు.విద్యార్థులకు శ్లోకాలు నేర్పించి వారిచే చెప్పించారు.అలాగే దేశ ప్రముఖుల జీవిత చరిత్ర చదివించి వారిచే చెప్పించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎల్వి రమణ,విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ బంగారమ్మ పండగలో గండి రవికుమార్

విశాలాంధ్ర -సబ్బవరం: మండలంలోని మొగలిపురం గ్రామ ప్రజలు ఆరాధ్య దేవత శ్రీ బంగారమ్మ అమ్మవారి పండుగ అనుపు మహోత్సవం సందర్భంగా గురువారం ఉదయం 5 గంటల నుండి అమ్మవారికి ధూప, దీప,నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.పెందుర్తి నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకులు గండి రవికుమార్ పాల్గొని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించి కష్ట సుఖాలలో ఆఅమ్మవారి ఆశీస్సులు మా ప్రాంత ప్రజలు అందరి పైన ఎల్లప్పుడూ ఉండాలని , అందరూ సుభిక్షంతో మెలగాలని అమ్మవారిని కోరుకున్నారు అక్కడ మా గ్రామ సిరపరపు వారి కళ్లాలు యూత్ వారు సుమారు 2000 మంది భక్తులకు ఏర్పాటు చేసిన పులిహోార ప్రసాదం , మజ్జిగ , ఐస్ క్రీం ఆయన పంపిణీ కార్యక్రమాన్ని ప్రారభించారు.ఆయనతో వైస్సార్సీపీ నాయకులు యడ్ల నాయుడు , ఐ డి బాబు , గండి ముత్యాలనాయుడు , నాయుడు , ఎమ్మెల్యే దేముడు , కరక రాము, గురి శ్రీనివాస్ , సిరపరపు కుమార్ , నవీన్ , వసంతకుమార్ , చైతన్య , దిలీప్ , శేఖర్ , రమేష్ మరియు గండి రవికుమార్ యువసైన్యం ఉన్నారు.